ఖాసింపూర్‌లో భగీరథ నీటిని పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు, ఏఈ భిక్షపతి

నీటి స్వచ్ఛత, సరఫరాపై కేంద్ర బృందం పరిశీలన

నిజాంపేట, జూలై 5: మిషన్ భగీరథ నీటి స్వచ్ఛత, సరఫరాపై కేంద్ర బృందం సభ్యులు మండలంలోని రజాక్‌పల్లి, ఖాసింపూర్ గ్రామాల్లో శుక్రవారం పర్యటించి, పరిశీలించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఏఈ భిక్షపతి మాట్లాడుతూ 'జల్ జీవన్ మిషన్' కార్యక్రమంలో భాగంగా కేంద్ర బృందం ఇంటింటికీ తిరుగుతూ నల్లాల ద్వారా సరఫరా అవుతున్న నీటి పీహెచ్ స్థాయితో పాటు కుటుంబ సభ్యుల వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేసుకున్నారన్నారు. మిషన్ భగీరథ పైపునకు నల్లా కనెక్షన్ ఇచ్చిన చోట ఉండే ఫ్లో కంట్రోల్ వాల్ (ఎఫ్‌సీవీ)ను ఎట్టి పరిస్థితుల్లో తొలిగించకూడదని ఏఈ సూచించారు. కార్యక్రమంలో కేంద్ర బృందం సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీను, ల్యాబ్ స్టాప్ సమ్మయ్య, కార్యదర్శి గీతాంజలి, ఫీల్డ్ అసిస్టెంట్ మహంకాళి, ఉన్నారు.

గుండెపోటుతో బీఆర్ఎస్ కార్యకర్త మృతి



పార్థివ దేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్

రేగోడ్, జూలై 5: గుండెపోటుతో బీఆర్ఎస్ కార్యకర్త తాటిపల్లి గ్రామానికి చెందిన కుసంగి నాగయ్య గురువారం రాత్రి మృతిచెందాడు. అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొని పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి బీఆర్ఎస్, తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి రమేశ్, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు రవీందర్, మారుతి రావు, శేఖర్, బండప్ప, పుండరీకం దిగంబర్‌రావు, ప్రసాద్, లక్ష్మణ్ ఉన్నారు.

దయనీయంగా ఆఫీస్ సబార్డినేట్ల జీవితాలు

- ఆఫీస్ సబార్డినేట్ల జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఖుర్షీద్

మాట్లాడుతున్న ఆఫీస్ సబార్డినేట్ల జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఖుర్షీద్

మెదక్, జూలై 5 (నమస్తే తెలంగాణ): పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న ఆఫీస్ సబార్డినేట్లు ప్రమోషన్లకు నోచుకోవడంలేదని, వారి జీవితాలు దయనీయంగా మారాయని జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఖుర్షీద్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. 20 ఏండ్లుగా వెట్టిచాకిరీ చేస్తున్నామని వాపోయారు. వీరి సర్వీస్ రూల్స్ ఉద్యోగోన్నతులు ఇతర శాఖలతో పోల్చుకుంటే చాలా వ్యత్యాసం ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న బదిలీలతో 4వ తరగతి ఉద్యోగులకు ఎలాంటి లాభం లేదన్నారు. అర్హత ఉన్న ఉద్యోగులకు ప్రమోషన్లు ఇచ్చి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట కోశాధికారి దుబ్బ రాజ్యం, ఉపాధ్యక్షులు సిద్ధిరాములు, రాములు, ఆఫ్రోజ్ తదితరులు ఉన్నారు.

కేజ్ వీల్స్‌తో రోడ్లపైకి ట్రాక్టర్లు వస్తే చర్యలు

మెదక్ అర్బన్, జూలై 5: కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్లను బీటీ, సీసీ రోడ్లపై నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ బాలస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీటీ, సీసీ రోడ్లపై నడపడంతో డ్యామేజ్ అవుతాయన్నారు. ప్రభుత్వం ఎంతో వ్యయంతో మెరుగైన ప్రయాణం కోసం రోడ్లు ఏర్పాటు చేస్తున్నదని, కేజ్ వీల్స్‌ను రోడ్లపై నడపడంతో ధ్వంసమవుతున్నాయని, నడపొద్దని పేర్కొన్నారు. ట్రాక్టర్ కేజ్ వీల్స్ ఉన్న ట్రాక్టర్ యజమానులపై మోటారు వాహన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి

ఎంపీఓకు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి

శివ్వంపేట, జూలై 5: పంచాయతీ కార్మికులకు రావాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ.మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం పంచాయతీ కార్మికులతో ఎంపీవో తిరుపతిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను శుభ్రం చేస్తున్న పంచాయతీ కార్మికులకు 5 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలుచేయడంలేదన్నారు. పెద్దగొట్టిముక్తలో పంచాయతీ కార్మికుడికి ప్రమాదం జరిగిందని, ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. పంచాయతీ ఉద్యోగ, కార్మిక యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆసిఫ్, మండల ప్రధాన కార్యదర్శి శంకర్, బాలకృష్ణ, స్వామి, వసంత, కృష్ణ, వెంకటేశ్, భాస్కర్, నర్సింలు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి

చిన్నశంకరంపేట, జూలై 5: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి సూచించారు. శుక్రవారం ఆమె చిన్నశంకరంపేట ఎస్టీ హాస్టల్‌ను సందర్శించారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలని వార్డెన్ సత్యనారాయణకు సూచించారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు.

తోటి మిత్రులు ఆదుకున్నారు..

రామాయంపేట, జూలై 5: అనారోగ్యంతో మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి తోటి స్నేహితులు ఆర్థిక సాయం చేసి ఆదుకున్నారు. శుక్రవారం పట్టణానికి చెందిన స్నేహితుల బృందం పుట్టి సందీప్ నేతృత్వంలో బాధిత కుటుంబానికి రూ.20 వేల నగదును అందజేశారు. పట్టణంలో నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మాదరి లక్ష్మణ్ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు ఆర్థికంగా తమవంతు సాయం అందజేశారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న తోటి స్నేహితులు

అర్ధరాత్రి అరెస్టులు సరికాదు

- నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- బీఆర్ఎస్వీ, బీజేవైఎం, బీజేపీ, ఏబీవీపీ నాయకుల ముందస్తు హౌస్ అరెస్ట్
- ముట్టడికి యత్నించిన వారిని పోలీస్‌స్టేషన్లకు తరలింపు

నర్సాపూర్‌లో బీజేవైఎం నాయకులను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు

వెల్దుర్తి: బీజేపీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌లో ఉంచిన పోలీసులు

కౌడిపల్లి: కలెక్టర్ ఆఫీస్ ముట్టడిని అడ్డుకుంటారని ముందస్తుగా బీజేపీ నాయకుల అరెస్టు

నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అబద్ధపు హామీలు ఇచ్చి గద్దెనిక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను నిలువునా ముంచిందని బీఆర్ఎస్వీ మెదక్ నియోజకవర్గ అధ్యక్షుడు రంజిత్‌గౌడ్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై నిరసన వ్యక్తం చేస్తూ విద్యార్థి సంఘాలు తలపెట్టిన టీఎస్పీఎస్సీ కార్యాలయ ముట్టడి నేపథ్యంలో నిజాంపేటలో రంజిత్‌గౌడ్‌తో పాటు ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రశాంత్‌ను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. నిరుద్యోగుల సమస్యలపై కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టిన బీజేవైఎం నాయకులను నర్సాపూర్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వడంలో మోసాలకు గురిచేయడం సరికాదని ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు శశికాంత్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటే అమలు చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డీఎస్సీని మూడు నెలలు పోస్ట్ పోన్ చెయ్యాలన్నారు. వెంటనే 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ వెయ్యాలని డిమాండ్ చేశారు. బీజేవైఎం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేపట్టిన బీఆర్ఎస్వీ, బీజేవైఎం, బీజేపీ, ఏబీవీపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. కొంతమందిని హౌస్ అరెస్ట్ చేయగా, మరికొంతమందిని పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఆయా సంఘాల నాయకులను అరెస్ట్ చేయడం హేయమైన చర్యగా వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచించి, నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

- న్యూస్‌నెట్‌వర్క్, మెదక్, జూలై 05

రామాయంపేటలో విలేకరులతో మాట్లాడుతున్న ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు శశికాంత్

మనోహరాబాద్‌లో బీజేపీ నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

తూప్రాన్‌లో బీజేపీ నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

శివ్వంపేటలో బీజేపీ నాయకులను అరెస్టు చేసిన స్థానిక పోలీసులు

ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి

చెత్తపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేశ్

మెదక్ మున్సిపాలిటీ, జూలై 5: ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేశ్ అన్నారు. వానకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా 5, 16, 20వ వార్డుల్లో కౌన్సిలర్లు ఆంజనేయులు, వసంత్, లక్ష్మీనారాయణగౌడ్‌లతో కలిసి శుక్రవారండ్రై డే నిర్వహించారు. వార్డుల్లో దోమలు పెరగకుండా నీరు నిల్వ ఉండే ప్రదేశాలు, పాత టైర్లు, నీటి తొట్లు, కొబ్బరి బొండాలు తదితర వాటిని గుర్తించి శుభ్రపరిచారు. కార్యక్రమంలో వార్డు అధికారి సావిత్రి, ఆశ కార్యకర్త అనసూయ, రిసోర్స్ పర్సన్ యమున, మున్సిపల్ పారిశుధ్య జవాన్లు మహబూబ్, సంజీవ్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్‌కు అర్హుడిని కానా?

రసీదును చూపుతున్న మల్లేశం

చిలిపిచెడ్, జూలై 5: 'నేను ఉచిత విద్యుత్‌కు అర్హుడిని కాదా.. ఎంపీడీవో, విద్యుత్ కార్యాలయాల్లో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం అవడంలేదు' అని చిలిపిచెడ్ మండలం చండూర్ గ్రామానికి చెందిన ముకుంద మల్లేశం తెలిపారు. ఆరు నెలల నుంచి ఎంపీడీవో, విద్యుత్ అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకుపోయినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనకు ఉచిత విద్యుత్ వస్తలేదని, గృహజ్యోతి పథకం రసీదును తీసుకుని ఎంపీడీవో, విద్యుత్ కార్యాలయాలకు వెళ్లినా పని కావడంలేదని ఆరోపించారు. ఇలా రోజు కార్యాలయాల చుట్టూ తెప్పించుకుంటూ తన సమస్యను పరిష్కరిస్తలేరన్నారు. వెంటనే సమస్య పరిష్కరించి తనకు ఉచిత విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వెంటాడి కాటేస్తున్న వీధికుక్కలు

చేగుంట, జూలై 5: గ్రామాల్లో వీధి కుక్కలు వెంటపడి కాటేస్తుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుపుతున్నారు. మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన నర్సింహులు శుక్రవారం తన పశువులు తోలుకుని పొలం వద్దకు వెళ్తున్న సమయంలో ఊర కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. వెంటనే చేగుంట పీహెచ్‌సీలో కుక్కకాటుకు సంబంధించిన ఇంజక్షన్లు వేసినట్లు డాక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు.

చికిత్స పొందుతున్న ఇబ్రహీంపూర్‌కు చెందిన నర్సింహులు

మందుల కొరత లేకుండా చూడాలి

నార్సింగి ప్రభుత్వ దవాఖానలో ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న జిల్లా వైద్యాధికారి శ్రీరామ్

- జిల్లా వైద్యాధికారి శ్రీరామ్

చేగుంట, జూలై 5: దవాఖానల్లో మందుల కొరత లేకుండా చూడాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని డీఎంహెచ్‌వో శ్రీరామ్ అన్నారు. నార్సింగి మండల కేంద్రంలోని పీహెచ్‌సీని జిల్లా వైద్యాధికారి శుక్రవారం తనిఖీ చేశారు. రోజూ ఓపీ వివరాలు, రోగులకు అందిస్తున్న సేవలు, వైద్య సిబ్బంది పని తీరును డాక్టర్ రవికుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వ దవాఖానలో నార్మల్ డెలివరీలు ఎక్కువగా అయ్యేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

అప్‌గ్రేడేషన్ జాబితా అందజేత

నర్సాపూర్, జూలై 5: పట్టణంలోని ఖజానా అధికారికి అప్‌గ్రేడేషన్ జాబితాను పీఆర్టీయూ సభ్యులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి సామ్యానాయక్ మాట్లాడుతూ నర్సాపూర్ ఎస్‌టీవో పరిధిలోని పాఠశాలలో అప్‌గ్రేడ్ చేసిన లాంగ్వేజ్ పండిట్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులు, క్యాడర్ స్ట్రెంత్ అప్‌డేట్ చేయాలని నర్సాపూర్ ఖజానా అధికారికి అప్‌గ్రేడేషన్ జాబితా అందజేశామన్నారు. మెదక్ జిల్లాలోని 154 లాంగ్వేజ్ పండిట్ తెలుగు, 130 లాంగ్వేజ్ పండిట్ హిందీ, ఫిజికల్ ఎడ్యుకేషనల్ టీచర్ పోస్టులను స్కూల్ అసిస్టెంట్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేసిన జాబితాను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వీరేశం, సభ్యులు శ్రీకాంత్‌గౌడ్, కీరు రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

పాతకక్షలతో ఇరువర్గాల ఘర్షణ

రామాయంపేట, జూలై 5: ఇరువర్గాల ఘర్షణలో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన రామాయంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఇద్దరు ముస్లింలు దుకాణాలు నడుపుకొంటున్నారు. ఇద్దరి మధ్య కొంతకాలంగా వివాదాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం మాటామాటా పెరిగి ఇరువురు దాడులకు దిగారు. దాడుల్లో ఎండి బాబాకు పక్కనే ఉన్న వ్యక్తి హైమద్ పాషా కత్తితో దాడి చేశాడు. దీంతో బాబా తలపై, చేతికి, కంటికి తీవ్ర గాయాలై రక్తస్రావమైంది. వెంటనే కుటుంబీకులు రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. ఈ విషయంలో రామాయంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాబా కుటుంబసభ్యులు తెలిపారు.

ఏటీఎం చోరీకి విఫలయత్నం

ధ్వంసమైన ఏటీఎంను పరిశీలిస్తున్న రామాయంపేట ఎస్సై రంజిత్

రామాయంపేట, జూలై 5: దుండగులు ఏటీఎం చోరీకి విఫలయత్నం చేసిన ఘటన రామాయంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని బస్టాండ్‌లో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని బస్టాండ్ వద్ద ఉన్న ఏటీఎంలో చోరీ చేసేందుకు విఫలయత్నం చేశారు. ఎంతకూ డబ్బులు బయటకు రాకపోవడంతో ఏటీఎం మిషన్‌ను ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న ఎస్సై రంజిత్ ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. బ్యాంకు మేనేజర్ ఫిర్యాదు మేరకు పంచనామా నిర్వహించి, కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

వెంటనే బొగ్గు బావుల వేలం రద్దు చేయాలి



అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లకు వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

మెదక్, జూలై 5 (నమస్తే తెలంగాణ): బీజేపీ ప్రభుత్వం బొగ్గు బావుల వేలం వెంటనే రద్దు చేయాలని, సింగరేణికే బొగ్గు బ్లాక్‌లను కేటాయించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే.నరసమ్మ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం తల పెట్టిన శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను నేరుగా సింగరేణికే కేటాయించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నుల రూపంలో సింగరేణి ఏటా రూ.8 వేల కోట్లు చెల్లిస్తుందన్నదన్నారు. ఇలాంటి సంస్థను ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బరిగే బస్వరాజు, కొరింకల మల్లేశం, జిల్లా కమిటీ సభ్యుడు సంతోష్, నాయకులు లచ్చాగౌడ్, షౌకత్, కొమరయ్య పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సాయం

కౌడిపల్లి, జూలై 5: కౌడిపల్లికి చెందిన బర్ల రాజు ఏడుపాయల డ్యామ్‌లో పడి మృతి చెందిన విషయం తెలిసిందే. శుక్రవారం రాజు కుటుంబానికి కౌడిపల్లి బీఆర్ఎస్ యువ నాయకుడు సాలె నవీన్ ఆర్థిక సాయం అందజేసి నివాళులర్పించారు. ఆయనతో ఆదిత్య, విజయ్, చారి తదితరులు ఉన్నారు.

దుర్భాషలాడిన వ్యక్తిపై కేసు నమోదు

శివ్వంపేట, జూలై 5: పంచాయతీ కార్యదర్శిపై దుర్భాషలాడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహిపాల్‌రెడ్డి తెలిపారు. మండలంలోని రత్నాపూర్ పంచాయతీ కార్యదర్శి నాగరాజుగౌడ్ డ్యూటీలో ఉండగా గ్రామానికి చెందిన ఓట్ల రాజు, గాజుల ప్రసాద్‌తో పాటు మరికొంతమంది బూతులు తిట్టడంతో కార్యదర్శి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు బానిస కావొద్దు

మనోహరాబాద్, జూలై 5: మత్తు పదార్థాలు, డ్రగ్స్, గంజాయికి బానిసలై, తమ అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఆర్డీవో జయచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో డ్రగ్స్, గంజాయిపై అవగాహన కల్పించారు.

సీజన్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

సోని, దుర్గ, సీహెచ్‌వోలు కిషన్, సంపతి, రాజిరెడ్డి, ల్యాబ్‌టెక్నీషియన్ నర్సింహులు, ఏఎన్ఎంలు అనురాధ, రూప, జ్యోతి, పద్మ, ప్రమీల, దేవమ్మ, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు తదితరులున్నారు.

చేగుంట, జూలై 5: సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ డాక్టర్ అనిల్‌కుమార్ అన్నారు. చేగుంటలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శుక్రవారం వివిధ గ్రామాలకు చెందిన ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటుచేశారు. గ్రామాల్లో ఇంటింటి సర్వే చేసి జ్వరాలు, ఇతర జబ్బులు ఉన్న వారి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అయుష్ డాక్టర్ మనోహర్,పల్లె దవాఖాన వైద్యులు

ఇన్‌స్పైర్ అవార్డ్స్ నామినేషన్‌పై అవగాహన

మెదక్ మున్సిపాలిటీ, జూలై 5: ఇన్‌స్పైర్ అవార్డ్స్ 2024-25 విద్యా సంవత్సరానికి ఆన్‌లైన్‌లో నామినేషన్‌పై అవగాహన నిర్వహించనున్నట్లు డీఈవో రాధాకిషన్ తెలిపారు. టీషాట్(నిపుణ చానల్) ద్వారా శనివారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ డైరెక్టర్, విషయ నిపుణుడు గాజర్ల రమేశ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 6 నుంచి 10 తరగతి చదువుతున్న విద్యార్థులతో పాటు భౌతిక, రసాయన, జీవ, గణిత శాస్త్రాలపై ఆసక్తి గల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. అదనపు సమాచారం కోసం జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఏఎంవో సుదర్శనమూర్తిని సంప్రదించాలని సూచించారు.

8న కొల్చారం తైబజార్‌వేలం

కౌడిపల్లి, జూలై 5: కొల్చారం మార్కెట్ యార్డులో ఈ నెల 8న తైబజార్ వేలం పాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి అంజయ్య తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ.5వేలు అడ్వాన్స్, పంచాయతి బకాయిలు, చెల్లించి వేలంలో పాల్గొనాలని పేర్కొన్నారు.

నెంబర్‌ప్లేట్ లేని వాహనాలు సీజ్

వాహనాలను సీజ్ చేసిన పోలీసులు

చిన్నశంకరంపేట, జూలై 5: నెంబర్‌ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తున్నట్లు ఎస్సై నారాయణ తెలిపారు. శుక్రవారం వాహనాలను తనిఖీ చేస్తుండగా నెంబర్ ప్లేట్ లేని 5 ద్విచక్రవాహనాలను సీజ్ చేశారు. ప్రతి వాహనం వెంట తప్పనిసరిగా సంబంధించిన పత్రాలు ఉంచుకోవాలని ఎస్సై తెలిపారు. మద్యం తాగి వాహనాలను నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రాయిలాపూర్ వాసి అదృశ్యం

కుంతాలపల్లి స్వామి

రామాయంపేట, జూలై 5: మండలంలోని రాయిలాపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాయిలాపూర్ గ్రామానికి చెందిన కుంతాలపల్లి స్వామి చుట్టపు చూపుగా సిద్దిపేట జిల్లా భూంపల్లి మండలం పోతారెడ్డిపేటలోని తన బంధువుల ఇంటికి నాలుగు రోజుల క్రితం భార్యా పిల్లలతో వెళ్లాడు. స్వామికి కొంతకాలంగా మతిస్థిమితం లేదు. పోతారెడ్డిపేటలో స్వామి కనిపించకుండా పోయే సరికి కుటుంబీకులు తమ బంధువుల వద్ద వెతికారు. ఎక్కడా సమాచారం లభించలేదు. దీంతో శుక్రవారం రామాయంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం 16K to 18K ఏజెంట్ కమీషన్ 6K. 9640258899, 9640468899. NT-325758-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్రియాయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.